# ముక్కంటి ఆలయ ఈవోగా బాపిరెడ్డి

..... ముందే చెప్పిన 'విశాలాంధ్ర' .....

Visalandhra EFFECT విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా టి.బాపిరెడ్డిని నియమిస్తూ సోమవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరున ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 32మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న టి.బాపిరెడ్డిని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ రెగ్యులర్ కార్యనిర్వహణాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన టి.బాపిరెడ్డిని ముక్కంటి ఆలయ కార్యనిర్వ హణాధికారిగా నియమిస్తారని 'విశాలాంధ్ర' నెల రోజుల కిందటే వార్త రాసింది. అదే నేడు నిజమైంది.

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 30 అక్టోబరు 2024 8 పేజీలు

పారిశ్రామికాభివృద్ధిలో...

# భాగస్వామ్యులు కావాలి

- శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో రాష్ట్ర పరిశ్రమలశాఖామంత్రి

**విశాలాంధ్ర - సత్యవేడు:** నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామి పెట్టుబడుల కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంలో భాగస్వామ్యులు కావాలంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఆహార శుద్ధి శాఖా మంత్రి టి.జి.భరత్ శ్రీసిటీలోని పరిశ్రమల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీసిటీలో పరిశ్రమల ప్రధాన కార్యనిర్వాహకులు (సీఈఓలు), ఇతర ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన పారిశ్రామిక విధానం-4.0 తీరు తెన్నుల గురించి వివరించారు.నూతన తన పారిశ్రామిక విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను, 10 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా కార్యాచరణను అమలు చేస్తామని మంత్రి చెప్పారు. ఈ విధానంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఈ), ఎలక్ట్రానిక్స్, ఆహార శుద్ధి, పర్యావరణ హరిత శక్తి, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులపై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. వేగం, సామర్థ్యం, సుస్థిరత ద్వారా ఆర్థిక పరివర్తన సాధించే ప్రాథమిక సూత్రాలతో పారిశ్రామిక పాలసీ రూపకల్పన చేయబడిందన్న ఆయన, సుస్థిర పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించుకుంటూ ఆవిష్కరణలు,

2

# తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషిచేస్తాం

- సంక్షేమం,అభివృద్ధి సమ పాళ్లలో అమలుకు కట్టుబడిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు
- దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అమలుకు శ్రీకారం
- కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం : మంత్రి అనగాని సత్య ప్రసాద్

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని,సంక్షేమం మరియు అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అని,తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి,రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల అమలుపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటే శ్వర్,జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు లతో కలిసి జిల్లా అధికా రులతో తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి వర్యులు సమీక్ష సమావేశం నిర్వహించగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశిం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితర ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మార్గద ర్శనంలో తిరుపతి జిల్లా లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి కొలువైన జిల్లాలో ఇంఛార్జి మంత్రిగా తాను రావడం

2

.... శ్రీవారి భక్తులకు ....

## దీపావళి శుభాకాంక్షలు

- టీటీడీ ఈవో

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** ఈనెల 31వ తేదిన దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ ఈవో జె.శ్యామలరావు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

2లో

2లో

గ్రామాల పరిశుభ్రతపై...

# శ్రద్ధ పెట్టండి

- సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి : జిల్లా కలెక్టర్



**విశాలాంధ్ర -చిత్తూరు :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టడం, పన్నుల వసూళ్ల సంబంధిత అంశాల పై ఎంపిడిఓలు, ఈ ఓ పిఆర్ డి లు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలు, ఈ ఓ పిఆర్ డి లను ఆదేశించారు.

రాష్ట్రస్థాయి అండర్- 17 కబడ్డీ పోటీల్లో

## చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం

**విశాలాంధ్ర - చౌడేపల్లి :** రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్ 17 కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. అన్నమయ్య జిల్లా రాయచోటి నందు రెండు రోజులుగా అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నాయి. ఈ పోటీలలో శ్రీకాకుళం జట్టును ఓడించి చిత్తూరు జిల్లా బాలికల కబడ్డీ టీం ప్రథమ స్థానంలో నిలచింది చిత్తూరు జిల్లా కబడి టీంకు చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో ఆతిథ్యం ఇచ్చారు. క్యాంపుకు సహకరించిన చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కేసి నవీన్ బాబు క్యాంపుకు సహకరి ంచారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజురెడ్డి అన్నారు.

2

## ఈవోగా బాపిరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)** దాదాపు రెండేళ్ల తరువాత ముక్కంటి ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ ఈవో పాలనలోనైనా ముక్కంటి ఆలయ పాలన గాడిలో పడుతుందేమో వేచి చూడాలి.

## అభివృద్ధికి అన్ని విధాల కృషిచేస్తా

**(మొదటి పేజీ తరువాయి)** అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు సమాంతరంగా అభివృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదటగా తాను ఐదు ఫైళ్ళపై మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు,అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సంతకం పెట్టారని అన్నారు. మెగా డిఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాల ఫైలుపై సంతకం చేశారని అన్నారు. పెన్షన్ల పెంపు ద్వారా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఒకటో తారీఖున లబ్దిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని, తొలి రోజుననే సుమారు 95 శాతంపైగా పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని, మన తిరుపతి జిల్లాలో చక్కగా అధికారులు సమన్వయంతో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రతి పేద వాడికి కడుపు నిండా మూడు పూటలా భోజనం పెట్టాలనే సదుద్దేశంతో నామ మాత్రపు ధర రూ.5 కే పట్టణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లలో అందిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. 130 రోజుల్లో రోజుకు ఒక మంచి పని చేసేలా మంచి పథకాలు అందిస్తూ రోజుకు ఇరవై గంటలు మన ముఖ్యమంత్రి కష్టపడి పని చేస్తున్నారని కొనియాడారు.గత 5 సంవత్సరాల ప్రభుత్వంలో మన రాష్ట్రం 15 సంవత్సరాల వెనక్కు వెళ్ళిపోయిందని మన రాష్ట్రానికి పునః వైభవం తెచ్చేలా మన ముఖ్యమంత్రి అనుక్షణం పని చేస్తున్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం, మన దేశం, పరిశ్రమలు ఇప్పుడు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఎందుకంటే విజన్ ఉన్న నాయకుడు మన సిఎం చంద్ర బాబు నాయుడు అని ప్రగాఢ విశ్వాసం వారికి ఉందని అన్నారు. రాబోయే 23 సం. లకు ప్రణాళికా వేసుకుని మన రాష్ట్రం అగ్ర స్థానంలో ఉండేలా చేయాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 తో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక అందించే దిశలో ముఖ్యమంత్రి అనేక మార్గదర్శకాలు చేశారు. సీనేరేజి కూడా తీసేసారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చర్యలు ఉంటాయని తెలిపారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. ఉంచిత ఇసుక పాలసీ పై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. పేదలకు అందుబాటులో ఇసుక ఉండాలనే లక్ష్యం అని, వారికి స్థానికంగా అందుబాటులో ఉండే ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ సిఎం గారు శ్రీసిటీ నందు పలు పరిశ్రమల ప్రారంభం, భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అలాగే మన తిరుపతి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులు, ఇతర అవసరం నిమిత్తం వచ్చే వారు కలిపి సుమారు లక్ష మంది ప్రతి రోజు తిరుపతి జిల్లా సందర్శిస్తున్నారని, ఈ ప్రాంతాన్ని ఆతిథ్య రంగం, పర్యాటకంగా అభివృద్ధికి ఎంతో అవకాశాలు ఉన్నాయని అన్నారు. రిసార్ట్స్ ఏర్పాటు ద్వారా కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సు ముఖ ద్వారం దగ్గర పూడిక తీసే కార్యక్రమం కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో ఫ్రీ హోల్డ్ పేరుతో పేదవారి భూములను అన్యాక్రాంతం చేసుకున్నారని మన తిరుపతి జిల్లాలో కూడా ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ అయిన వాటి వెరిఫికేషన్ సర్వే ప్రక్రియ జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పూర్తి కాలేదని అందుకొరకు మరొక 15 రోజులు పొడిగించి నవంబర్ 15 నాటికి సదరు అంశంపై నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. విద్యుత్ అంశంలో కూడా స్పష్టంగా తెలియజేయడం అంటే 6400 కోట్ల భారం ప్రజలపై పెంచుతున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని,విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి లేదని, గతంలో 2015-19 లో మిగులు విద్యుత్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గతంలో నష్టాలు ద్వారా నే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడినది అని తెలిపారు. ప్రతి పేద వాడికి ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసి 4500కోట్ల రూపాయల ప్రణాళికలతో పలు కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రాబోవు జనవరి 2025 నాటికి ఆర్ అండ్ బి రోడ్లను గుంతలు లేని రోడ్లుగా చేసే దిశలో భాగంగా కేబినెట్ నిర్ణయం తీసుకుని పనుల మంజూరుతో పాటు పనులు ప్రారంభించి చర్యలు చేపడుతున్నామని అన్నారు.అలాగే పల్లె పండుగ కింద గ్రామీణ రహదారులు బాగు చేస్తున్నామని అన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు

**(మొదటి పేజీ తరువాయి)** కలియుగ ప్రత్యక్ష దైవమని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. అందరూ ధర్మమార్గంలో నడవడం ద్వారా శ్రీవారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ ఈవో కోరారు.

## చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం

**(మొదటి పేజీ తరువాయి)** కబడ్డీ క్రీడలో బాలికలు రాణించడానికి మన పాఠశాల పి ఈ టి రాజేంద్ర కృషి ప్రశంసనీయమన్నారు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించినందుకు స్థానికులు ఉపాధ్యాయులు జట్టును అభినందించారు

## భాగస్వామ్యులు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)** అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్స హించే ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలనే ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. పాలసీ క్రమబద్ధీకరణలో వ్యాపార వేత్తల సూచనలు, ఆలోచనలు ఎంతో కీలకమైందన్న మంత్రి, ఈ సమావేశంలో చురుకైన చర్చల ద్వారా ప్రతినిధులు తమ అభిప్రాయా లను తెలుపాలని కోరారు. మంత్రి వ్యాఖ్యలకు కొనసాగింపుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ మాట్లాడుతూ, మరింత విశ్లేషణతో 'వేగవంతమైన వ్యాపార విధానం' కోసం తీసుకువస్తున్న వివిధ నిర్ణయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, పరిశ్రమల కోసం అవసరమైన మౌలిక సదుపాయాల స్థాపన, అభివృద్ధి, రంగాలవారీగా ప్రోత్సాహకాలతో కూడిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల (పిఐపి) కోసం బహుళ-స్థాయి పెట్టుబడి ఫ్రేమ్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్ నూతన పారిశ్రామిక విధానం ప్రత్యేకంగా తీర్చి దిద్దబడిందన్నారు. ఈ విధానం సైజు (నానో నుండి మెగా) వారీగా పార్కులను వర్గీకరించడంతో పాటు వివిధ పెట్టుబడి శ్రేణులకు (సబ్‌లార్జ్, లార్జ్, మెగా) ప్రోత్సాహకాలను అందిస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షిం చడం, ఉద్యోగాలను సృష్టించడం, ఆర్థిక వృద్ధిని పెంచడం రాష్ట్రం లక్ష్యంలో భాగంగా వివరించారు.ప్రత్యేకంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పర్యావరణ స్నేహపూర్వక విద్యుత్, ఎలక్ట్రానిక్స్ మరియు ఆహార శుద్ధి రంగాలకు అధిక ప్రోత్సాహకాలు, 40% వరకు సబ్సిడీలు, 6% డీకార్బనైజేషన్ సబ్సిడీ మరియు వ్యాపార నిర్వహణలో తక్కువ సమయంలో సౌలభ్యాలను కల్పించడం, ఈ విధానంలో కీలకంగా ఉన్నాయని తెలిపారు. అంతేకాక, ఎగుమతుల లక్ష్యాన్ని 40 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ఆటోమోటివ్, ఔషధం, అంతరిక్ష రంగాలలో ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" నినాదంతో రాష్ట్రంలో 175 ప్రణాళికాబద్ధమైన పారిశ్రామిక పార్కులు,ఎలక్ట్రానిక్స్ కోసం ప్రత్యేకంగా నిధుల కేటాయింపు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ కల్పన, సుస్థిర వృద్ధిని సాధించడం ప్రభుత్వ లక్ష్యంలో భాగమన్నారు .రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పరిశ్రమల కోసం ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తూ, దీనిద్వారాస్థిరమైనపరి శ్రమాభివృద్ధినిసాధిం చాలన్నదిప్రభు త్వలక్ష్య మనిఆయనస్పష్టం జేశారు. శ్రీసిటీ పారిశ్రామిక వర్గానికి నూతన పారిశ్రామిక విధానం, దాని ముఖ్య అంశాలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినందుకు మంత్రి, కార్యదర్శికిశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ చొరవ ప్రపంచ పెట్టుబడులకు రాష్ట్రాన్ని ప్రధాన గమ్యస్థానంగా మార్చడంలో ప్రభుత్వ చురుకైన విధానానికి నిదర్శ నంగా ఆయన పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి, పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీసిటీలోని వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. డైకిన్ ఇండియా పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి ఇతర అంశాలను ఆరాతీశారు.రాష్ట్ర ఆర్థిక దృక్పథాన్ని సాకారం చేయడంలో ముఖ్యమైన ముందడుగు వేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ ప్రపంచ పారిశ్రామిక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్య నిబద్ధతతో ఈ సమావేశం ముగిసింది.

## శ్రద్ధ పెట్టండి

**(మొదటి పేజీ తరువాయి)** మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు ఎం పి డి ఓ లు,ఈ ఓ పి ఆర్ డి లతో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకుం టున్న చర్యలు, పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచి నీటి సరఫరా, పన్నుల వసూళ్ళు, సి సి రోడ్డు ల పురోగతి, సచివాలయ తనిఖీ సంబంధిత అంశాల పై జిల్లా కలెక్టర్ జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు,డి పి ఓ పార్వతి తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా పంచాయతీ సెక్రెటరీలకు దిశా నిర్దేశం చేయాలన్నారు. పారిశుధ్య లోపం కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేలా తాగునీటి ట్యాంక్ లను ప్రతి 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయించాలన్నారు. ,డయేరియా, హెపటైటిస్, టైఫాయిడ్ వండి వ్యాధులకు కారణమైన బాక్టీరియా, వైరస్ లు నీటి ద్వారానే వ్యాప్తి చెందుతాయని, ఈ వ్యాధులు ప్రబలకుండా ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీలు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు, కలుషిత నీటిని త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. క్రమం తప్పకుండా ఎంపిడిఓ లు తమ పరిధిలోని తాగునీటి ట్యాంక్ లను, ఓవర్ హెడ్ ట్యాంక్ లను ప్రతి 15 రోజులకోసారి శుద్ధి చేయించి జియో ట్యాగింగ్ ద్వారా ఫోటోలు, వీడియోలను రికార్డు చేయాలని, తదనంతరం వీటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. శుద్ధి చేయని ట్యాంకుల వివరాలను డిఎం అండ్ హెచ్ఓ రిపోర్ట్ తయారు చేసి సమర్పించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు ఏఎన్ఎం లతో సమన్వయం చేసుకుని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఎక్కువ శ్రద్ధ చూపాలని, తద్వారా గ్రామ పంచాయతీలను మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణను జెడ్ పి సి ఈ ఓ, డి పి ఓ, ఎం పి డి ఓ లు, ఈ ఓ పి ఆర్ డి లు ఖచ్చితం గా చేయాలన్నారు. తనిఖీలకు వెళ్ళిన సమయంలో ఫీవర్ కేసులు నమోదైన వివరాలను పరిశీలించాలని, తద్వారా మండల టీం అప్రమత్తంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. సి సి రోడ్ లు మంజూరైన మండలాలలో అందుకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పని తీరును పరిశీలించాలని సిబ్బ ంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించే విధంగా క్షేత్ర స్థాయిలో వర్తించి తగు సూచనలు చేయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది హాజరు గైర్హాజరు, గ్రీవెన్స్ రిజిస్టర్ లు, ప్రభుత్వ పథకాలు లబ్ధికి అందిన దరఖాస్తులు, సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గైర్హాజరైన సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సోమలలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం సోమల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో తహసీల్దార్, నాగరాజు ,ఎం.పి.పి. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మండల ఎస్.సి.ఎస్.టి మానిటరింగ్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద రామనాథం మాట్లాడుతూ మండల పరిదిలో గల దళిత వాడలకు స్మశాన వాటిక లు,అలాగే అంబే ద్కర్ భవనాల, విగ్రహ ప్రతిష్ఠ కొరకు స్థలంల మంజూరు చేయాలని అధికారులను కమిటీ సమావేశంలో కోరారు.ఈ సమావేశం కార్యాచ రణ ప్రణాళికను మండల స్థాయి అధికారులైన విద్యుత్ శాఖ, యుని యన్ బ్యాంక్ ,సప్తగిరి బ్యాంక్ ,పశు సంవర్ధక శాఖ అధికారులకు హాజరు కాలేదు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మంద రామనాథం మాట్లాడుతూ మా ఎస్.టి.ఎస్.టి మానిటరింగ్ సమావేశం కు రాక పోవడంతో మాకు ఆశాఖలలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా తెలుస్తుందని సమావేశంలో ప్రశ్నించారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపిఓ.దినకర్ మాట్లాడు తూ అర్హత ఉన్నప్రతి ఒక్కరూ జాబ్ కార్డు ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో సభ్యులు పి.జయ ప్రకాష్ మాదిగ ,ఎస్.మొగి లిశ్వర్వయ్య,ప్రభు ,కుమార్ , రెడ్డెప్ప,వెంకట రామయ్య,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది రైతులకు ఓ వరం

**– జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**

విశాలాంధ్ర – కార్వేటినగరం : మండల పరిధిలోని ఆర్కే వీబీ పేట గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి జే.మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సాగులో ఉన్న సాంకేతిక సమస్యలు వాటి పరిష్కారాల దిశగా ముందుకు సాగాలని రైతులను కోరారు. నావో యూరియా మరియు నావో డిఏపి ద్రవ ఎరువుల వాడటం ద్వారా 80, 90 శాతం వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా ఎనిమిది శాతం అధిక దిగుబడులు పొంద వచ్చునని తెలిపారు.రైతులు స్వయంగా వాడుకోవడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారాకూరగాయలు, పండ్లు సాగు చేసుకోవాలని తద్వారా రైతులు తమ ఆరోగ్యం సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు మాట్లాడుతూ పశువులకు కాల్షియం మినరల్ మిక్చర్ 50% రాయితీపై కావాలని కోరారు. అలాగే రైతులందరూ నూతన చెరకు వంగడాలు నూతన సాంకేతిక వ్యవ సాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. వ్యవసాయ అధికారిని హేమలత, వెటర్నరీ డాక్టర్ హేమ కుమార్, మండల శాఖ అధికారులురమేష్ రెడ్డి, గాయత్రి, మునిశేఖర రెడ్డి,సురేష్, నలని, అమరా వతి,గిరి, వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం**
చింతలవారిపల్లె (గ్రా॥), సోమల (మం॥)
చిత్తూరు జిల్లా

**e-Procurement Tender**
NIT No. TTD.18022/74/2022-EE 14 SEC-Dt: 17.01.2022

దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరబడినవి. వివరములకు క్రింది వెబ్‌సైట్‌ను చూడగలరు.
https://tender.apeprocurement.gov.in
ఇట్లు.. ఆలయ ధర్మకర్త

# నేటి బాలలే రేపటి యువరచయితులు

## బాల నేస్తాలు పుస్తకావిష్కరణ - కథలు రాసిన 44 మంది విద్యార్థులు
## యువశ్రీ మురళి సంపాదకత్వంలో పుస్తక ముద్రణ

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** నేటి బాలలే రేపటి యువ రచయితులు నేటి సమాజానికి ఎంతో అవసరం ఉన్నదని ఇద్దరు ఎంఈవోలు విద్యార్థులు భవిష్యత్తుపై హితవు పలికారు. మండలంలోని మంగళవారం కల్లివెట్టు పాఠశాల పిల్లల సృజనాత్మకతకు నిదర్శనం బాల నేస్తాలు పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు మొదటి ఎంఈఓ కే రవీంద్రనాథ్, రెండవ విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి భవిష్యత్ నేటి బాలలను రేపటి యువ రచయితలుగా తీర్చిదిద్దడానికి కోసం తెలుగు పండితులు, రచయిత యువశ్రీ మురళి పడుతున్న తపన తాపేత్ర విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి పాఠశాలలో ఆయన సేవలు ఘననీయంగా నిర్వర్తించడంలో అలుపెరుగని శ్రామికుడు అని కొనియాడారు. యువ శ్రీ మురళి సంపాదకత్వంలో ముద్రించిన కల్లివెట్టు బడి పిల్లల కథా సంకలనం బాల నేస్తాలు పుస్తకావిష్కరణ మండల విద్యాశాఖ అధికారులు ఆవిష్కరించి తొలి ప్రతిని బాల సాహితీవేత్త కృష్ణ స్వామి రాజుకి అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భవిష్యత్తుకు భాషా వారసులు ఈ బాల రచయితలని బాల సాహిత్య కథలు రాసిన విద్యార్థులను శతావధాని ఆముదాల మురళి శాలువా పుస్తకంతో సత్కరించారు.

## విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలను పెంపొందించాలి

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** పిల్లల్లోని భాషా సామర్థ్యాలను వెలికితీసి సృజనాత్మకంగా ఆలోచించేలా చేయడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని బాల సాహితీ వేత్త కృష్ణ స్వామి రాజు అన్నారు. మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు పండితుడు యువశ్రీమురళి ఆధ్వర్యంలో శతావధాని ఆముదాలమురళి వారిచే అష్టావధానం నిర్వహించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన అవధానం పృచ్ఛకులు నిషిద్ధాక్షరి- గండుపల్లి గోవిందయ్య, సమస్య- చిన్న యర్రయ్య, దత్తపది- యువశ్రీ మురళి, వర్ణన పేరూరు బాలసుబ్రమణ్యం, పురాణ పఠనం- డాక్టర్ యడవల్లి పరమేశ్వరయ్య, న్యస్తాక్షరి- డాక్టర్ నెమిలేటి కిట్టన్న, ఆశువు- ఏడుకొండలయ్య, అప్రస్తుత ప్రసంగం- డాక్టర్ రంగయ్యలు అడిగిన ప్రశ్నలకు అవధాని పద్యాలతో సమాధానాలు పూరించి రాబోవు దీపావళికి అవధానం అంకితం చేశారు. ఇందులో భాగంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి పిల్లలకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేలా కథల పుస్తకాలు చదివించాలని తెలిపారు. అనంతరం అవధాని ఆముదాల మురళికి పృచ్ఛకులకు జై తెలుగు తల్లి జ్ఞాపిక, శాలువా పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దాసు, దేవేంద్ర, లక్ష్మయ్య, జగన్నాథం, మాధవీలత, మురళీ ప్రసాద్, దీపిక, పలు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, పురుషోత్తం, పల్లిపట్టు నాగరాజు, శివారెడ్డి, మేఘనాథ్, మునెమ్మ, హరిబాబు,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పర్వదినం సందర్భంగా ఓపి, ఓటిలకు సెలవు

విశాలాంధ్ర- శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కు దీపావళి పండుగ సందర్భంగా 31.10.2024వతేది (గురువారం) రోజున ఓ.పి. మరియు ఓ.టి.లకు సెలవు దినంగా ప్రకటించినారు. స్విమ్స్ అత్యవసర విభాగవు (క్యాజువాలిటీ) సేవలు యదాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు.ప్రజలకు, పేషంట్లకు తెలియచేయడం కోసం పత్రికలవారుతమయొక్క ప్రధాన సంచికల యందు ప్రచురించవలసిందిగా కోరుచున్నాం.

### పార్టీలో కష్టపడిన వారికి

# నామినేటెడ్ పదవులు దక్కేనా!

**విశాలాంధ్ర - పుంగనూరు:** వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్గంలో నెంబర్ 2 గా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్య వహించిన పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను ఆయన తీవ్ర ఇబ్బంది పెట్టడం జరిగిందని నియోజకవర్గంలో ఆ నోట ఈ నోట కోడై కూసాడం జరిగింది పార్టీ కోసం గట్టిగా పని చేస్తే వారందరిపై అక్రమ కేసులు పెట్టారని నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చలు జరిగాయి అప్పట్లో పార్టీ బలోపేతం కోసం టిడిపి కేంద్ర రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు అలాగే నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి సూచనల మేరకు నియోజవర్గ పరిధిలో గట్టిగా పని చేసిన వారిలో మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఒకరు నియోజకవర్గంలో అధిక మొత్తంలో మైనార్టీ సోదరులంతా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంట నడుస్తుంటే అప్పుడు సయ్యద్ సుహేల్ భాష టిడిపి పార్టీలో ప్రభుత్వ వైఖరి పై తన వాయిస్ గట్టిగా వినిపించడంతో చిర్రెక్కిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి టిడిపి యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష పై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేయడం జరిగింది. దాదాపు రెండు నెలల పాటు పీలేరు సబ్ జైల్లో ఏ తప్పు చేయని నేరానికి శిక్ష అనుభవించి రావడం జరిగిందని ప్రచారంలో ఉన్నప్పటికీ ఇలా దాదాపు పది అక్రమ కేసులు ఆయన పై పెట్టిన ఆయన మాత్రం పార్టీలో గట్టిగా పార్టీ గెలుపు కోసం పోరాటం చేయడం జరిగింది. ఎక్కడ కూడా వైసీపీ ప్రభుత్వ ఒత్తిడి లకు లొంగకుండా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశించిన వార్డులలో సార్వత్రిక ఎన్నికల్లో పనిచేసి అధిక మొత్తంలో మెజార్టీ సాధించడం జరిగింది. అలాంటి నాయకులకు కార్యకర్తలకు టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు త్వరలో ప్రకటించే నామినేటెడ్ పోస్టులలో అవకాశం ఇచ్చి గుర్తించినప్పుడే ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో గట్టిగా పని చేయడానికి అవకాశం ఉంటుందని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కోరుకోవడం జరిగింది.

## విజేతలకు బహుమతులు పంపిణీ

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు మంగళ వారం తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పాఠ శాలలో బహుమతులు పంపిణీ చేశారు. విజే తలుగా నిలిచిన విద్యార్థులను అభినం దించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరంధామయ్య, వీరరాఘవరెడ్డి, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటరు ఆనందబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివరంజని, సుకుమార్, చెంగల్రాయులు, జయసింహ, భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

**విశాలాంధ్ర - గూడూరు :** సమాజంలో మూఢనమ్మకాలను పారదోలే ందుకు చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం సైన్స్ చెకు ముకి పోటీలు నిర్వహిస్తుందని గూడూరు జెవివి నిర్వాహకులు వేగూరు రాజేంద్ర వెల్లడించారు . గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ చెకు ముకి పోటీ మండల స్థాయి పరీక్షల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు జె.వి .వి సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్ర మాట్లాడుతూ సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా మూఢనమ్మకాలు పూర్తిస్థాయిలో పోలేదని చిత్తూరు జిల్లాలో మూఢనమ్మకంతో చనిపోయిన వారు బ్రతికి వస్తారని తల్లిదండ్రులు తమ ఇద్దరు బిడ్డలను చంపేశారని గుర్తు చేశారు. చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన పెంపొందించేందుకు జె.వి.వి ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుందని నవంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గూడూరు విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నారాయణ ,నాగరాజు ,సుమన్ రెడ్డి ,శ్రీనివాసాచారి ,చెంచు నారాయణ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కుక్కల బెడద నుండి కాపాడండి : మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు

**విశాలాంధ్ర - పుంగనూరు:** పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం నందు కౌన్సిల్ సమావేశాన్ని కమిషనర్ మధుసూదన్ రెడ్డి మంగళవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి చైర్మన్ హలీం భాష అధ్యక్షతన వహించి పట్టణ అభివృద్ధికి సంబంధించిన అజెండాలోని అంశాలపై సభ్యులు మాట్లాడాలని కోరడం జరిగింది సభ్యులు కిజర్ ఖాన్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో దారిలో ప్రజలు రాకపోకలు చేయడానికి తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది అన్నారు. అంతేగాక మొన్నటికి మొన్న చిన్నపిల్లలు దారిలో వెళుతుండగా కుక్కలు పిల్లలపై దాడి చేయడం జరిగిందన్నారు. దీనివలన తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని దీనిపై చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది అంతేగాక పట్టణ సర్వేర్ బదిలీపై వెళ్లడంతో పట్టణంలో జరిగే భూ క్రయవిక్రయాలు రిజిస్టర్ చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా సభ్యురాలు రెడ్డమ్మ మాట్లాడుతూ అనధికారికా లేఔట్లు బ్లాక్ లిస్టులో గతంలో పెట్టడం జరిగిందని కానీ ఇప్పుడు సెలవు దినాల్లో వాటిని బ్లాక్ లిస్టు నుండి తొలగించి క్రయవిక్రయాలు చేసుకుంటున్నారన్నారు అలా ంటి వారిపై చర్యలు చేపట్టాలన్నారు అనాధికారిక లేవట్ల వలన అమాయకులు బలికాకుండా కాపాడుకోవాల్సిన అవసరం మనం దరిపై ఉందన్నారు. ఇంటింటా మంచినీటి కోలాయి ఇచ్చే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టి పట్టణ ప్రజలకు త్రాగునీరు అందివ్వాలని కోరారు. అదే విధంగా మున్సి పల్ ఆదాయం పెంచే కొరకు కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వచ్చే ఆదాయం ద్వారా పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు పై విషయాలపై స్పందించిన కమిషనర్ మధుసూదన్ రెడ్డి త్వరలోనే కుక్కలను పట్టే కార్యక్రమం చేపడతా మన్నారు అక్రమ లేఔట్లను కూడా గుర్తించి క్రయవిక్రయాలు జరగకుండా చూస్తూ అమాయకులు బలికా కుండా చూస్తామ న్నారు. సర్వేర్ లేకపోవడంతో వారు సేవలు ఎక్కడ ఆగకుండా ఉండడానికి వీఆర్వో ద్వారా అన్ని కార్యక్ర మాలు చేపడుతున్నా మన్నారు. రిజిస్టర్లు చేసుకోవడానికి ఏ ఇబ్బంది లేదని తెలియజే స్తున్నామన్నారు అజెండాలోని అంశాలు నామోదించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరి ఇండ్లలో వెలుగులు నిండాలని కోరుకోవడం జరుగుతుం దన్నారు పట్టణ అభివృద్ధికి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పుంగ నూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్ని విధాలుగా తోడ్పాటు అందించడంతో ఆయన సలహాలు సూచనలతో ముందుకు వెళ్లడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన పతిరాజు

విశాలాంధ్ర- చౌడేపల్లి : కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు (పతిరాజు) కలిశారు. బెంగళూరులోని తాజ్ హొటల్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ముం దస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్తలు పురుషోత్తం రాజు, సుద ర్శన్ రాజు, తెలుగుదేశం నేత శ్రీరామ్ చిన్నబాబు ఉన్నారు.

## పరసారత్నంను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స తీసుకుని ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న మాజీ మంత్రివర్యులు పరసారత్నంని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం మాజీ మంత్రివర్యులు పరసారత్నంను తిరుపతి లోని వారి స్వగృహంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తో కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని బొజ్జల సుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే నాని, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## విశ్వం స్కూల్లో ఘనంగా లక్ష్మి ధన్వంతరి హెూమం

విశాలాంధ్ర-తిరుపతి: ధన త్రయోదశి మరియు జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక వరదరాజ నగర్ విశ్వం టాలెంట్ స్కూల్ నందు పార్థ ఆయుర్వేదిక్ హాస్పిటల్, సంస్కార్ ఫౌండేషన్, ది ఆయుర్వేదిక్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీగా ధన్వంతరి హెూమం నిర్వహించారు. దాదాపు 300 రకాల మూలికలను ప్రదర్శన గా ఉంచి, 108 మూలికలతో పూర్ణాహుతి నిర్వహించారు. గోపూజ, విష్వక్సేన పూజ, పుణ్యవచనం, ధన్వంతరి అభిషేకం మరియు హెూమం రామానుజ చార్యులు వారు చేత నిర్వహింపజేశారు. ధన్వంతరి విగ్రహ ఏర్పాటు చేయాలని ఆయుర్వేద డాక్టర్స్ మరియు సంస్కార్ ఫౌండేషన్ సభ్యులు వినతిపత్రం ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్థ సారది, సంస్కార్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్, సతీష్, విశ్వంవిద్యా సంస్థల చైర్మన్ డా.ఎ.ఎన్.విశ్వనాథ్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, విశ్వ చందన్ రెడ్డి, రామూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు సమావేశాలపై సమాచారం ఇవ్వరా ?

- తీర్మానాలు లేకుండానే పనులు మంజూరు చేస్తారా - ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదు
- మండల మీట్లో సభ్యుల ధ్వజం - భారీ పోలీస్ బందోబస్తు లో జరిగిన సమావేశం

విశాలాంధ్ర-రొంపిచెర్ల: గ్రామ పంచాయతీలలో జరిగే సమావేశాలపై సర్పంచులకు సమాచారం ఇవ్వకుండానే నిర్వహిస్తు న్నారని జాండ్ల వారిపల్లి సర్పంచ్ నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుంచి గ్రామపంచాయతీలలో ఎలాంటి సమావేశాలు జరిగిన సర్పంచ్ లకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ లకు సమాచారం ఇస్తామని హామీ ఇచ్చారు. జగనన్న లేవుట్ల లో పట్టాలు ఇచ్చిన వారందరూ ఇళ్ల పనులను నెల రోజులలోపు పూర్తి చేయాలన్నారు. లేకపోతే ఇల్లు రద్దు అవుతాయని హౌసింగ్ ఏఈ యోగానంద్ తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని కోరారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు మంజూరు చేసిన పెన్షన్లను తొలగించరాదని అన్నారు. పెన్షన్లు రద్దు అయితే పేదలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించకుండా ఎక్కడబడితే అక్కడ నిర్వహించడం అధికారులకు తగదన్నారు. మొట్లమల్లెల నగిరి లోని గ్రామ సచివాలయంలో సమావేశాలు నిర్వహించకుండా పెళ్లి కణం వద్ద రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం సబబు కాదన్నారు .మండల లో నవంబర్ 21న నాలుగు చెరువులకు సాగునీటి ఎన్నికలు జరుగుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ ముని చంద్ర తెలిపారు . ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు విజయ శేఖర్ బాబు ,నులురెడ్డప్ప, ఎంపీటీసీ రవణమ్మ , సిరాజున్నిసా, బోడిపాటివారిపల్లి సర్పంచ్ ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని చెంబెడ్ క్రాస్ రోడ్ హైవే 71 జాతీయ రహదారిపై వద్ద రెవిన్యూ శాఖ మంత్రులు మరియు తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా అనగానే సత్య ప్రసాద్ సూళ్లూరుపేట నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా పెళ్లకూరు మండలం టిడిపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య వారితో పాటు టిడిపి నాయకులు కలిసి పూలమాలవేసి శాలువాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా ధర్మమే జయము అన్నట్టుగా ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటించాలని సహనముతో విజయాలు అందించుకోవాలని తెలియజేశారు. ఇసుక, మట్టి, గ్రావెల్, మద్యపానం వంటి విషయా లలో నాయకులు జోక్యం ఉండకూడదని నారా చంద్రబాబు నాయుడు మాకు ఆదేశించారు. ఈ ఆదేశాలు మారకు తప్పక పాటించాలని టిడిపి నాయకులు అందర్నీ కోరారు. ఈ కార్యక్రమంలో మురళి నాయుడు, మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి, యుగంధర్ గౌడ్, నరేంద్ర యాదవ్, సిద్దు నాయుడు, సురేష్ నాయుడు, మారాబత్తిన గురవయ్య, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పలనాడు జిల్లా పెద్దాపురంలో మండలానికి చెందిన షేక్ హుస్సేన్ ( 60) ఇతను మంచాలకు నవార్లు అలిస్తూ ఉండేవాడు. వ్యాపారనిమిత్తం రేణిగుంట నుంచి పుత్తూరు, నగరి ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై మంగళవారం ఉదయం తడుకు వరకు వస్తుండగా, హర్యానా లారీ చెన్నైకి వెళు తూ ముందు వెళుతున్న ద్విచక్ర వాహనంను ఢీకొంది. దీంతో స్కూటర్ లారీ కిందికి వెళ్లడంతో విడిగా కాలు విడిపోయి బాడీ మొత్తం లారీ చక్రం కింద తగులుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన షేక్ హుస్సేన్ ను పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పంచనామా నిర్వహించారు. లారీని డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యా దీవెన బిల్లులు విడుదల చేయండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: దీర్ఘకాలి కంగా పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గురవయ్య మాట్లాడుతూ విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులు రూ.3480 కోట్ల మేర పేరుకు పోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపో యారు. తల్లికి వందనం పథకం సొమ్ము ఎప్పుడు అమ్మల ఖాతాల్లో జమవుతాయో తెలియకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని మండి పడ్డారు. డిగ్రీ విద్యలో మేజర్, మైనర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలని కోరారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని మెస్ చార్జీలు నెలకు రూ.3 వేలివ్వాలని కోరారు. జీవో నెం.77 రద్దు పరచి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్ మెంట్ వర్తింపజేయాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయరాదనీ, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, నాగరాజు, గంగాధర్, శ్యామ్, భువనేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐలో ఆయుర్వేద దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి: జాతీయ ఆయుర్వేద దినోత్సవ మును పురస్కరించుకొని స్థానిక అన్నమ్మయ్య సర్కిల్ సమీపంలోని కార్మిక రాజ్య బీమా (ఈ. ఎస్. ఐ )ఆసుపత్రి లో మంగళవారం ఆయుర్వేద వైద్యం, ఉత్పత్తులు వాడటం వల్ల కలిగే ఉపయోగాలపై రోగులకు, లబ్ధిదారులకు, సిబ్బందికి ఆయుష్ డాక్టర్లు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ. వి. ఎస్. ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్స్ కె. శ్రీధర్, పి. రమేష్ కుమార్, ఆయుష్ డాక్టర్లు శ్రీలత, గాయత్రి, మంజరీ, నర్సింగ్స్ సూపరింటెండెంట్ సి. అమ్ములు తదితరులు పాల్గొన్నారు

## మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించిన నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : రాష్ట్రం లోని మహిళలకు దీపావళి కానుకగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని , మహిళల అభ్యున్నతి కోసం పొదుపు సంఘాలు మొదట ప్రారంభించింది చంద్రబాబు అని నెలవల విజయశ్రీ అన్నారు,. మంగళవారం చెంగాళమ్మ ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం మెప్మా గ్రూప్ మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కూడా పరిశీలించి కొన్ని తినుబండారాలను కొనుగోలు చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్,టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు చిట్టేటి పెరుమాళ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు పచ్చవ మాధవ నాయుడు, నల్లబోయిన రాజ సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర–గూడూరు : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు తెలిపారు. గూడూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గూడూరు రోడ్డు రవాణా సంస్థ అధికారులు వాహనాలు తనిఖీలు కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డు రవాణా సంస్థ అధికారులు వాహనాలను తనిఖీ చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయడంతో పాటు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా చలానాలు విధించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

## విజయశ్రీని సన్మానించిన మున్సిపాలిటీ పాలకవర్గం

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట మున్సిపల్ సమావేశ భవనమునందు మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ కి పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్లు జలదంకి వెంకటకృష్ణారెడ్డి, షేక్ రఫీ గజమాలతో సత్కరించారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు సమస్యలను శాసనసభ్యురాలు దృష్టికి తీసుకుని వెళ్ళగా, వాటిని త్వరలో సంబంధిత మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ మకార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి,మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట ఏఎంసి మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరైనారు.

# విద్యా వ్యవస్థ రక్షణకోసం పోరాడుదాం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–తిరుపతి: అఖిల భారత విద్యార్థి సమైక్య తిరుపతి 17వ నగర మహాసభ గంధమనేని శివయ్య భవన్ నందు నిర్వహించుకోవడం జరిగింది. తిరుపతి నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి ఆరోవరక సభ్యులు ఉదయ్ ,మాట్లాడుతూ దేశంలో ప్రైవేటీకరణ దిశగా విద్యా వ్యవస్థ నడుస్తుందన్నారు, కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 10శాతం నిధులు కేటాయించలేదన్నారు. చదువు ప్రైవేటు మయం డబ్బుమయం అయిపోయిందని, పేద సామాన్య వర్గాలకు అందుబాటులో లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడిచిన... ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకుంటుంటే అంతమందికి 15వేల రూపాయలు ఇస్తామన్నా ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు ఎంతవరకు నెరవేర్చలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పేర్కొన్నారు జాతీయ నూతన విద్యా విధానం వల్ల రాష్ట్రంలో చాలా విద్యా సంస్థలు మూతపడ్డాయని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రైవేటీకరించే జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని కోటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన ,బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 500 రూపాయలకు పెంచాలని, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న హాస్టల్ భవనాలను గుర్తించి... వెంటనే కొత్త భవనాలు నిర్మించాలన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తిరుపతి నగర నూతన కమిటీని ప్రవేశపెట్టారు.నగర అధ్యక్షులుగా హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వినయ్, కోశాధికారిగా చిన్నం ప్రీతి, ఉపాధ్యక్షులుగా మోహన్, పులికొండ, వెన్నెల, మంజు నాథ్ సహాయ కార్యదర్శులుగా చంద్ర నాయక్, శృతి, భరత్, నంద కిషోర్, సయ్యద్‌నీ, కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు.

### మహిళలపై హింస

## నివారించడంలో ప్రభుత్వాలు విఫలం

### -ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షురాలు గుడ్లూరు భారతి

విశాలాంధ్ర– తొట్టంబేడు: మహిళలపై జరుగుతున్న హింస అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షురాలు గుడ్లూరు భారతి విమర్శించారు. ఐఎఫ్టీయూ జాతీయ కమిటీ పిలుపుమేరకు మంగళవారం శ్రీకాళహస్తిలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పశ్చిమబెంగాల్, కేరళ, ఉత్తర ప్రదేశ్‌లో మహిళలపై అత్యాచారాలు జరిగిన తీరు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయని అన్నారు. అర్ధరాత్రి మహిళ ఒంటరిగా తిరిగి ఇంటికి చేరినప్పుడే దేశానికి స్వాతంత్రం వచ్చినట్లుగా భావించాలని జాతిపిత మహాత్మా గాంధీ అభిప్రాయపడ్డారన్నారు. కానీ నేడు పట్టపగలైన మహిళలపై జరుగుతున్న దారుణ హత్యలు, అత్యాచారాలు మహిళలకు కొరవడిన రక్షణను కళ్ళ ముందు కనిపిస్తున్నాయన్నారు. దీనికి తోడు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, లైంగిక దాడులు కూడా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వంటింటికే మహిళలు పరిమితం కారాదని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని... ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడే పరిస్థితి రావాలని మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఆశిస్తున్నారని చెప్పారు. కానీ మహిళలు పనిచేసే చోట కూడా రక్షణ లేకుండా పోయిందని పశ్చిమ బెంగాల్లో ఓ వైద్యురాలు పై జరిగిన దారుణ హత్యాచారం నిదర్శనమన్నారు. ఈ సంఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసిందన్నారు. దేశంలో సగభాగంగా ఉన్న మహిళలకు నేడు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షురాలు భారతి, శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణ, శోభ, కల్పన, అంగన్వాడీ నాయకులు శాంత కుమారి, మణి శ్రీ , సురేఖ, స్వరాజ్ లక్ష్మి మోహన్ రాణి, తనూజ, జహీరా, పార్వతి, మణెమ్మ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్గుముడిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర– సూళ్లూరుపేట: పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గంలోని ఉగ్గుముడి, మతకా ముడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. కవిత, ఉద్యాన శాఖ అధికారి వై. యామిని, మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు బి. కవిత సర్పంచులు, రైతులు పాల్గొన్నారు. ఉద్యాన శాఖ ద్వారా 50శాతం సబ్సిడీలో మిరప పంటకి మల్చింగ్ షీట్ ఇవ్వడం జరుగుతుంది కాబట్టి అర్హులైన రైతులు నమోదు చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి తెలిపారు మరియు మిరపకి డ్రిప్ ఇరిగేషన్ 90శాతం సబ్సిడీలో ఇస్తున్నారు. కావలసిన రైతులు నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రబీ సీజన్లో పంట వేసిన రైతులు పంట నమోదు చేయించుకోవాలి అని వ్యవసాయ అధికారి ఎన్. కవిత తెలిపారు.

## అభివృద్ధి పనులపై మంత్రికి వినతి పత్రం

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గిరిబాబు

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: సత్యవేడు నియోజకవర్గం లోని నారాయణవనం మండల తాసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలుపెట్టాలని తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ కలిసి వినతిపత్రం అందించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గిరిబాబు క్లస్టర్ ఇంచార్జ్ షణ్ముఖం గత తెలుగుదేశ హయాంలో తాసిల్దార్ కార్యాలయం పునాదులు వేసి ప్రారంభించినప్పటికీ వైకాపా అధికారంలోకి రావడంతో ఎక్కడ పనులు అక్కడికే నిలిచిపోవడంతో ఆ పనులను ప్రారంభించాలని మంత్రికి వినతి పత్రం అందించడం జరిగింది సుమారు కోటి రూపాయలతో తాసిల్దార్ కార్యాలయం నిర్మాణం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మారుతున్న సమాజానికి తగ్గట్టుగా నూతన నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా నారాయణ వనం మండల అభివృద్ధి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**విశాలాంధ్ర-గూడూరు:** రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం లోని. సాయి ఎన్ క్లేవ్ నందు పలు రకముల యాభై మొక్కలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ రోటరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సీనియర్ ఆడిటర్ కంటి రామ్మోహన్ రావు, పి.ఎం రావు, కృష్ణం రాజు, వాసు, బాల సుబ్రహ్మణ్యం, బాలరామి రెడ్డి, గోగుల వెంకట కృష్ణా రెడ్డి, నాగులు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేపీ అగ్రహారంలో గ్రామసభ

**విశాలాంధ్ర- కార్వేటినగరం :**మండల పరిధిలోని మంగళవారం కేపి అగ్రహారంలో రిసర్వే గ్రామ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా రెవిన్యూ పరిధిలో గల భూ సమస్యలను స్థానికుల నుంచి అధికారులకు వినతులు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ స్వరూప రాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలకు పరిష్కరించాలని ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్పీ పీ.బాబు,జిడి నెల్లూరు తెలుగు యువత కార్యదర్శి బిగల రమేష్, సర్పంచ్ శేఖర్ రెడ్డి, కార్యదర్శి గ్రామ సచివాలయ సర్వేయర్లు,రైతుల తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ :** పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ ఆనంగి హరి అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. అందువల్ల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

**విశాలాంధ్ర-గూడూరు:** రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ పథకాన్ని తీసుకు వచ్చిందని పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మాజీ మండల ఉపాధ్యక్షురాలు మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలోని గమల్ల పాలెంలో ఉచిత గ్యాస్ పథకం పై స్థానిక మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పారు అని హామీల్లో భాగంగా దీపావళి కానుకగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత గ్యాస్ పథకాన్ని తీసుకు వచ్చారు అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ గ్యాస్ ను బుక్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక మహిళ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట మున్సిపల్ కౌన్సిలర్ సాధారణ సమావేశం

### కొళాయి పన్నులు కట్టిస్తున్నారు మరి తాగునీరు ఎక్కడ: కౌన్సిలర్లు

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట** :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయం నందు మంగళవారం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ దబల శ్రీమంత రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మీజూరూ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కొళాయి పన్నులు చెల్లించిన వాళ్లు వెంటనే కొళాయి పన్ను చెల్లించాలని ఆదేశాలు జారీచేస్తున్నారు కానీ అసలు సులూరుపేట లోని బజారు వీధుల్లో త్రాగునీరు రావడంలేదని త్రాగునీరు కొనుక్కొని తాగుతున్నారని అధికారులు వెంటనే స్పందించి త్రాగునీరు అందించవలసిందిగా కోరుతున్నామన్నారు. అలాగే కాలంగి నది పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వలన కాలంగినది కాలుష్యంగా మారి, పూడిపోతుందని రాబోవు రోజులు వర్షాకాలం కావున వర్షాలు వలన విజయవాడలో బుడమేరు వాగు లాగా సులూరుపేట మునిగే అవకాశాలు ఉన్నాయని కావున ఎమ్మెల్యే గారు స్పందించి 10 ఎకరాల స్థలాన్ని మున్సిపాలిటీ కేటాయిస్తే ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకోవచ్చుని కౌన్సిలర్ల తరపున కోరుతున్నామన్నారు.ఈ సమావేశంలో7 వార్డు సభ్యురాలు సన్నారెడ్డి సౌజన్య మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు సూళ్లూరుపేట మునిసిపాలిటీ నిధులు నుండి 9 లక్షల రూపాయలు విలువచేసే త్రాగునీరుని అందించారని అజెండాలో పొందుపచారని ఈ విషయం వార్డు సభ్యులు కానీ, మీడియా మిత్రులకు కానీ తెలియకుండా ఎవరికి పంచిపెట్టారు ఎవరికి కాంట్రాక్టు ఇచ్చారు కనీసం వార్డు సభ్యుల కన్నా తెలపాలి కదా అని సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో 20 అంశాలను ఆమోదించేందుకు ప్రవేశపెట్టగా3 అంశాలను కౌన్సిలర్లు తిరస్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే చెన్నయ్య మాట్లాడుతూ కౌన్సిలర్లు అడిగిన విషయాలు అన్నిటికీ బదులు తెలిపారు. అలాగే విజయవాడ వరదలకు 6000 త్రాగునీరు బాక్సులను పంపినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

**విశాలాంధ్ర-చంద్రగిరి:** విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఆర్ఒ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని అన్ని మండలాల కార్యాలయాలు దగ్గర చేపట్టిన ధర్నా కార్యక్రమం సందర్భంగా చంద్రగిరి ఎంఆర్ఒ కార్యాలయం ముందు విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజు బకాయిలు 3480 కోట్ల రూపాయలు ఫెండింగ్ పెట్టడం వల్ల, ఈ కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలు అవుతున్న విడుదల చేయక అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తాం అని హామీ ఇచ్చినప్పటికి అమలు చేయలేదని, చంద్రగిరి లో ఎస్సి హాస్టల్ కు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద నియోజక వర్గం అయినా చంద్రగిరి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం తో ఉన్నత విద్య ను చదవలేక విద్యార్థులు డ్రాప్ ఔట్ అవుతున్నారని తక్షణమే చంద్రగిరి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయాలనీ, ఈ సమస్యలు పై శాసనసభ్యులు దృష్టి పెట్టి సీఎం దృష్టి కి తీసుకెళ్లి విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. విద్యా రంగ సమస్యలు పై నవంబర్ 6 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఉంటుంది అని జిల్లా వ్యాప్తంగా నెలకొన్న విద్య రంగ సమస్యలు పై విద్యార్థులు కదిలి అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 16 మండలాల్లో కరువు

**విశాలాంధ్ర- చిత్తూరు:** జిల్లాలో 16 మండలాలను కరువు ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇందులో పెనుమూరు యాదమరి, గుడిపాల మండలాల్లో అత్యంత కరువు ప్రాంతాలుగా ఉన్నట్లు ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. మిగిలిన ఎస్ఆర్ పురం చిత్తూర్ శాంతిపురం రొంపిచర్ల,పూతలపట్టు సోమల, పుంగనూరు పలమనేర్ ,బైరెడ్డిపల్లి వీకోట, గుడిపల్లి, కుప్పం రామకుప్పం, మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం పేర్కొంది.

## దాత సహకారంతో వాడుకలోకి మరుగుదొడ్లు

**విశాలాంధ్ర- చౌడేపల్లి** : దాత సహకారంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్లు వాడుక లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు పలమనేరు మార్గంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కొంతకాలంగా మరుగుదొడ్ల సమస్య ఉంది ముఖ్యంగా మహిళలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి ఇటీవల పలమనేరు డిపో ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే మరుగుదొడ్లను వాడుకలోకి తేవాలని ప్రయాణికులు కోరగా పట్టణానికి చెందిన జనసేన నాయకుడు గండోడి చరణ్ రాయల్ తన సొంత నిధులతో ఆర్టీసీ బస్టాండులో ఉన్న మరుగుదొడ్లను వాడుకునేందుకు చర్యలు తీసుకున్నారు. పొదల మాటున ఉన్న మరుగుదొడ్లను జెసిబి సాయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు ఆర్టీసీ బస్టాండ్ నందు బోరు మోటారు విద్యుత్ సౌకర్యం ఉంది. ఆర్టీసీ అధికారులు మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేనట్లయితే తనవంతుగా నూతన మరుగుదొడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని గండోడి చరణ్ రాయల్ తెలిపారు.

## ఘనంగా పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

**విశాలాంధ్ర - సోమల:** సోమల మండలం సోమల పోలీస్ స్టేషన్ లో దసరా ఉత్సవాలు సందర్భంగా ఆయుధ పూజను సిఐ రాంభూపాల్,ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ పూజ లో తాము ఉపయోగిస్తున్న ఆయుధాలను, పూజలో ఉంచి ప్రత్యేక అలంకరణ చేశారు.ఈ పూజకు మండల నాయకులను ఆహ్వానం పలికారు.ఈ పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఉమాపతి నాయుడు, మాజీ సర్పంచ్ ,శ్రీనివాసులు నాయుడు,మాజీ ఎం.పిటి,సి,రమేష్ నాయుడు, మునిరాజ నాయుడు , వి.జనార్దన్,హెడ్ కానిస్టేబుల్ దేవరాజులు,నగేష్ ,బాల చంద్ర, బుద్ధ నాయక్ ,మోహన్,సుధారాణి,సావిత్రి, ధనలక్ష్మి నాగరాజు, చలపతి , రిజ్ వన్ తదితరులు పాల్గొన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన డిఆర్ఓ

## జిల్లాలో 15,66,502. మంది ఓటర్లు

విశాలాంధ్ర -చిత్తూరు, జిల్లాకు సంబంధించి 2025 ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ఏ ఆర్ ఓ లు, పోలింగ్ కేంద్రాలు, బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వ తేది వరకు క్లెయిమ్ లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నవంబర్ నెలలో ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడానికి కళాశాలలు, గ్రామ, మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 12లోపు క్లెయిములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 2025 జనవరి 06 న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,269 పోలింగ్ లొకేషన్ లలో 1,776 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పురుష ఓటర్లు 7,71,264, స్త్రీ ఓటర్లు 7,95,165 మరి హిజ్రాలు 73 మొత్తం 15,66,502 ఓటర్లు ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లకు సంబంధించి 3,214 మంది పురుషులు, 92 మంది స్త్రీలు మొత్తం 3,306 మంది ఉన్నారని, ఇందులో విభిన్న ప్రతిభావంతుల23,503, 18-19 సం.ల మధ్య 19,544 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## ప్రకృతి వనరులతో వ్యవసాయం చేయండి

**విశాలాంధ్ర- సత్యవేడు:** ప్రకృతి వనరులను ఉపయో గించుకొని వ్యవసాయం చేయాలని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏడి సుబ్ర హ్మణ్యం కోరారు. మంగళ వారం అంబాకం,మదనంజేరి గ్రామములో వ్యవసాయ శాఖ ఏవో మురళి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంట సాగులో కృత్రిమ ఎరువులు, పురుగు మందులు,కలుపు మందులు ఉపయోగించడం వల్ల పంట దిగుబడిలో రసాయన అవశేషాలు ఉంటుందన్నారు.ఈ నేపథ్యంలోనే ప్రకృతి వ్యవసాయనికి అనుగుణంగా గోమూత్రం, గోపేడ, వేప ఆకులు వంటి స్థానిక వనరులతో వ్యవ సాయం చేయడం ఉత్తమం అన్నారు.తదనంతరం వరిలో కలుపు యాజ మాన్యం, ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై వ్యవసాయ ఏవో మురళి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రమణ్యం వ్యవసాయ అధికారి మురళి,గ్రామ వ్యవసాయ సహాయకులు రుద్రయ్య రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఆయుధ పూజ

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ కొడగంటి రామచంద్ర, ఎంపీపీ వేముల యశోద,వైస్ ఎంపిపి విడుదల మాధవ రెడ్డిలు పాల్గొని అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధపూజ కోసం కార్యాలయంలో పూల మాలలు, రంగవల్లికలు, మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు.

## అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి: ఎస్సై

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** బాణాసంచా దుకాణం ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మంగళవారం మండల ఎస్సై విశ్వనాథ్ నాయుడు దీపావళి పండుగను పురస్కరిం చుకుని టపాసుల వ్యాపారులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులకు వ్యాపారులు సహకరించాలన్నారు హెచ్చరికలు పెడచెవిని పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా దీపావళి దుకాణాలు పెట్టకూడదన్నారు అక్రమంగా నిల్వ ఉంచిన అనధికారికంగా టపాసులు విక్రయించిన సంబంధిత వ్యాపారులపై వ్యాపారులపై పేలుడు పదార్థాల చట్టం ద్వారా కేసు నమోదు చేపడుతుందని హెచ్చరించారు. తప్పనిసరి అనుమతులు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసులు హెచ్చరికలను నిబ్బందులను ఉల్లంఘించిన యెడల చట్టరీత్యా చర్యలు తప్పదన్నారు. తాత్కాలిక బాణాసంచా తయారీ విక్రయాలు లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే ప్రమాదాల నివారణకు అవసరమైన నీరు,ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని, తప్పనిసరిగా టపాసులు విక్రయ దుకాణాల వద్ద సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటి నగరంలోనే గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆల యంలో మంగళ వారం ఉదయం పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా హథిరామ్ బావాజీ

## బర్సీ మహెూత్సవాలు ప్రారంభం

**విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :** బంజారా ప్రజలు నిర్వహించే 595వ హాథిరామ్ బావాజీ బర్సీ మహెూత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సేవాలాల్ మహారాజ్ వారి జన్మస్థలం సేవగడ్ గుత్తి నుండి ప్రారంభమై బంజారా తండాలన్నీ అఖండ జ్యోతితో పర్యటిస్తూ తిరుపతి గాంధీ రోడ్ లోని హాథిరాం బావాజీ మఠంలో దర్శించి మహా భోగ్ నిర్వహించి సప్తగిరులపై వెలసిన బాలాజీ మందిరం ప్రక్కన ఉన్న హథిరామ్ మఠంలో పూజలు నిర్వహించారు. క్రీస్తుశకం 1529లో పాప వినాశనం శ్రీవేణుగోపాల స్వామి మందిరం పక్కన జీవ సమాధి అయిన హాథిరాం బావాజీ వారిని దర్శించు కొని భోగ బండారో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర సంబంధించిన రాష్ట్రాలకు బంజారా యాత్రికులు పాల్గంటూ పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గిరిజన నవ సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు శివశంకర్ నాయక్, సునీల్ నాయక్, హనుమంతు నాయక్, శేఖర్ నాయక్, తదితర బంజారా ప్రజలు పాల్గొన్నారు.

### 9కోట్లు ఖర్చుపెట్టిన

## ఉపాధి హామీ పథకం

**విశాలాంధ్ర- పెనుమూరు:** పెనుమూరు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా 2023 24 సంవత్సరానికిగాను 9 కోట్లు ఖర్చుపెట్టినట్లు ప్రాజెక్టు అధికారి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో పాల్గొని మాట్లాడుతూ. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఇంకుడు గుంతలు తీయడం చెరువుల్లో గుంతలను ఏర్పాటు చేయడం ప్రజలకు అవసరమగు పనులను చేపట్టడం మరియు రైతులు ఏర్పాటు చేసుకున్న చనిపోయిన మామిడి మొక్కలను తీసేసి ఆస్థానంలో వేరే మొక్కలు నాటాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు. రైతులకు అవసరమగు శాశ్వత పనులను గుర్తించి వాటిని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో డీడీవో ఉమావాని ఏపీడి సుబ్రహ్మణ్యం ఎస్ఆర్పి మల్లికార్జున. సూపరెంటెంట్ పూర్ణచంద్ర. మరియు అన్ని పంచాయతీలకు సంబంధించినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు. క్లస్టర్ ఇన్చార్జులు మొదలగువారు పాల్గొన్నారు.

### నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** నాలెడ్జ్ అస్మెంట్ పరీక్షల్లో స్థానిక శ్రీరాం నగర్ కాలనీలోని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయ భేరి మ్రోగించారు. మాట్‌లో 27 మంది, పాట్ లో 19 మంది, చాట్ లో 26 మంది రెండవదశకు అర్హత పొందారు. ఈ పరీక్షలో సుమారు 62 మంది అర్హత సాధించడం అభినందనీయం అని పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. రూపాదేవి తెలిపి, అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఎజిఎం సురేష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి పోటీతత్వం పెంపొందే సామర్థ్యాన్ని పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్చార్జి త్రివేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తిరుపతి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలసి మంగళవారం వీఐపీ విరామ సమయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు వీరిని శ్రీవారి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ కూడా పాల్గొన్నారు.

## జిల్లాడి ఆర్ఓగా భాధ్యతలు స్వీకరించిన కె. మోహన్ కుమార్

**విశాలాంధ్ర - చిత్తూరు:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లాకు జిల్లా రెవెన్యూ అధికారిగా కేటాయించబడిన కె. మోహన్ కుమార్ మంగళవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ నందు పదవీ భాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డిఆర్ఓ ఛాంబర్ లో ఆయన డిఆర్ఓగా బాధితుల స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఆర్ఓను కలెక్టర్ ఏవో కులశేఖర్ ఇతర సెక్షన్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## వన్య ప్రాణులను వేటాడితే...
# కఠిన చర్యలు

### వన్యప్రాణుల సంరక్షణకు ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
### - టోల్ ఫ్రీ నెంబర్: 18004255909

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సచివాలయంలో అటవీ శాఖాధికారులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ పొన్న మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలియజేసారు. అడవు లను సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడటం మనందరి బాధ్యతని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుదైక కుటుంబం,భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని, వాటికి మనలాగే బతికే హక్కు ఉందనియుగంధర్ అన్నారు. వన్య ప్రాణుల వేట, అక్రమ రవాణా సమాచారం ఉంటే యాంటీ పోచింగ్ సెల్ కు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారని తెలిపారు. యుగంధర్ మాట్లాడుతూ "వన్య ప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్య ప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషేదం. ఎవరైనా వన్యప్రాణులను వేటాడటం, అటవీ సంపదన నాశనం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం, బాధ్యతగల ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మంచి ప్రభుత్వంతోపాటు బాధ్యత గల ప్రభుత్వమని తెలియజేసారు.ముఖ్యంగా అటవీశాఖ అధికారులు విధులకు కట్టుబడి ఉన్నారు. చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో ఇటీవల చిరుత పులిని చంపిన నిందితులను మూడు రోజుల్లో పట్టుకొని రిమాండ్ కు తరలించారు. అలాగే పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను రోజుల వ్యవధిలో అదుపులోకి తీసుకు న్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, చంపినా, అక్రమ రవాణా కు పాల్పడినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురండని తెలిపారు. 180042 55909 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించండి. అలాగే అటవీ సంపదను నాశనం చేసినా, అక్రమ మైనింగ్ కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం క్షేత్ర అటవీ శాఖ డీఆర్వో కరణ్ సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుమార్, అరుణా దేవి, గంగులయ్య, సచివాలయ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచనున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

### - జిల్లా సిపిఐ కార్యదర్శి కార్యదర్శి నాగరాజు
### చిత్తూరులో విద్యుత్ డివిజన్ ఆఫీసుట సిపిఐ నిరసన

**విశాలాంధ్ర - చిత్తూరు:** ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడానికి వ్యతిరేకంగా మంగళవారం చిత్తూరు గాంధీ రోడ్ లోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పన్నుల రూపంతో సామాన్య ,మధ్యతరగతి ప్రజలు అతలాకుతలానికి ఇబ్బందులు గురి అవుతున్న తరుణంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు, రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఒకపక్క పెరుగుతున్న సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు వాడుకున్న విద్యుత్ యూనిట్లకుకు వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్న ఎప్పుడు ఉపయోగించిన విద్యుత్కు సర్దుబాటు చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు చెల్లించమనడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు కరెంట్ చార్జీలో పెంచబోము ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేస్తాం సామాన్య మధ్యతరగతి ప్రజల పైన విద్యుత్ భారాన్ని మోపమని చెప్పిన తెలుగు దేశం ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే కరెంట్ చార్జీలు పెం చడం న్యాయమా ?ధర్మమా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు ? గతంలో కరెంట్ విద్యుత్ ఛార్జింగ్ పెంచడంతో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిందని అలాంటి ఉద్యమాలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించి ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు ఈరోజు జరిగిన ధర్నా కార్యక్రమంలో వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వదిలిన కరెంటు భూతాన్ని తరిమేయండి అనే నినాదంతో ముఖానికి భూతాల బొమ్మ మాస్క్ ధరించి కరెంటు భూతాన్ని తరిమేయండి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపీనాథ్ , మణి ,ఆరుముఖం రెడ్డి ,దాసరి చంద్ర ,విజయ గౌరీ ,రమా దేవి ,కోమల ,కవిత ,లతా రెడ్డి, మునిరత్నం నాయుడు, దామోదరం ,ప్రియా ,రఘు ,చంద్రయ్య , గజేంద్ర బాబు,రమేష్ బాబు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఖో ఖో పోటీలవిజేతలకు చిత్తూరు ఎంపీ లక్ష రూపాయలు ఆర్థిక నజరానా

**విశాలాంధ్ర - చిత్తూరు:** రాష్ట్రస్థాయి 43 సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీల్లో విజేతలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 43వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలు ముగింపు వేడుకలకు చిత్తూరు ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఖో ఖో పోటీల్లో విజేతలకు తనవంతుగా ఆర్థిక పరంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు రూ15 000, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా జట్టుకు రూ7500, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న తూర్పు గోదావరి జిల్లా జట్టుకు రూ15000, రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జట్టుకు రూ7500 , అలాగే బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచిన విజయనగరం విశాఖపట్నం జిల్లాల చెందిన జట్టులకు 5000 రూపాయలు చొప్పున, బాలకలవిభాగంలో మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం, నెల్లూరు జిల్లా జట్టులకు 5000 రూపాయలు చొప్పున ,ఖో ఖో క్రీడాకారుల శిక్షణ కోసం మరో 40 వేల రూపాయలు అందజేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు . విజేతల ఆర్థిక నజరానా కు సంబంధించి నగదును , మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా , డి ఎస్ డి ఓ బాలాజీ, కోచ్ రాజేష్ లకు ఎంపీ నగదు ను అందజేశారు. ఈ ప్రోత్సాహ నగదును తన రాదే కన్స్ట్రక్షన్స్ ద్వారా అందిస్తున్నానని, అలాగే క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజుర్ శీన, సీనియర్ క్రీడాకారులు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి
# వైభవంగా పవిత్ర సమర్పణ

**విశాలాంధ్ర - చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్స వర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యా రాధన, రక్షాబంధనం, అన్నప్రానా యానం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులు కు దర్శనం ఇచ్చారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, భక్తులు అధికారులు పాల్గొన్నారు.